# అపూర్వ పరిణయం

## 'ప్రసన్న'

"నువ్వు ఏం ధైర్యం చూసుకుని ఇందులో దిగావురా?" సుబ్బారావు కనుపించగానే కనకం అడిగిన మొదటి ప్రశ్న ఇది.

సుబ్బారావుకు మొదట ఏమీ అర్థం కాలేదు. తెల్లబోయి మా కేసి చూస్తూ "ఎందులోనా?" అన్నాడు.

"ఇందులోనే—ఈ ఇన్సూరెన్సు ఏజంటు ఉద్యోగంలో."

"ఏంరా?" అన్నాడు సుబ్బారావు.

"ఏం అంటావేమిటిరా? నీ కేమంత పదిమంది డబ్బున్న వాళ్ళతో పరిచయం ఉందనీ, అపరిచితులతో స్నేహం చేసుకొనే శక్తి నీ కేమాత్రం ఉందనీ, అసలు నువ్వు ఏ భరోసా చూసుకుని ఇందులో దిగావు అంట?"

"డబ్బున్న పరిచయస్థు లుంటేనేనా—లేకపోతే ఇన్సూరెన్సు చేయించలేనా?"

"చేయించవచ్చు. అయితే దాని కెంత కావాలి? ముక్కూ మొహం ఎరగని వాళ్ళతో మొదట పరిచయం చేసుకోవాలి. ఆ పరిచయాన్ని స్నేహంలోకి దింపాలి. ఆ తర్వాత ఇన్సూరెన్సు విషయం ఎత్తాలి. ఆ పిమ్మట వాళ్ళు నీకు ఇన్సూరు చేసేలాగ వీ బుట్టలో వేసుకోవాలి. ఇంత అయితే ఒక కేసు అవుతుంది. ఇలాంటి పరిశ్రమ రోజూ పడాలి. ఇందులో నువ్వు ఏ ఒక్కటయినా చేయగలవా?"

"చేయలేంరా?"

"చాలు చాలులే! తల్లి పుట్టిల్లు మేనమామకు తెలియదూ? కొత్త వ్యక్తి వస్తే ఆడ పిల్లలా పక్కకు తప్పుకొనే మనిషట! వీడట! మొహం ఎరగని వాళ్ళచే ఇన్సూరెన్సు చేయిస్తాడట! ఎవళ్ళైనా వింటే నవ్వుతారు ఇంక వూరుకో!"

"నేను కొత్త వ్యక్తితో పరిచయం చేసుకోలేననేగా నీ అనుమానం?"

"అనుమానం ఏమిటి? అది జగ మెరిగిన సత్యం"

"ఎన్నటికీ కాదు."

"కాదంటే అయిందా?"

"అవక పోతే పందెం వెయ్యి."

"దేనికి?"

"నీ ఇష్టం వచ్చిన వ్యక్తిని చూపించు. ఆ వ్యక్తి నిన్నంత క్రితం ఎరగక పోయినా, తెలిసినట్లు మాట్లాడి ఇట్టే పరిచయం చేసుకుంటాను. చేసుకుంటే నాకు నువ్వు అయిదు రూపాయలు ఇయ్యి. లేకపోతే నేను నీకు ఇస్తాను."

"అయితే సరే—దీనికి మీ ఇద్దరూ సాక్ష్యమే కదూ?" అన్నాడు కనకం నన్నూ దీక్షితుల్నీ చూస్తూ.

"సరే" అన్నాం.

ఆ మర్నాడు నేను దీక్షి కనకం సుబ్బారావు బీచికి వెళ్ళాం అక్కడ నిన్నటి పందెన్ని బుజావు చేసుకోవడం కోసం.

ఆడవాళ్ళు మగవాళ్ళు ఇద్దరు ఇద్దరు నలుగురు నలుగురుగా ఆ బీచినిండా కూర్చున్నారు. వీరిలో ఎవరితో మాట్లాడమందామా అని చూసి చూసి చివరకి కనకం ఆ జనానికందరికీ దూరంగా పచ్చ చీర కట్టుకుని నీళ్ళకేసి పరధ్యానంగా చూస్తూన్న ఒక యువతిని సుబ్బారావుకుచూపించి "ఆవిడతో మాట్లాడిరా" అన్నాడు.

సుబ్బారావు కదన రంగానికి కదిలే కొదమ సింగంలా కాలు కదిపేసరికి "ఆగు. మేం అక్కడకు దగ్గర్లోనే నుంచుంటాం. అసలు నువ్వా వ్యక్తితో మాట్లాడావో, లేదో చూడటానికి నీ ప్రక్కన వీడు వుంటాడు." అని నన్ను చూపించాడు.

"ఓ! నాకేం భయమా రమ్మను" అన్నాడు సుబ్బారావు.

సుబ్బారావూ, నేనూ బయల్దేరాం.

ఆ అమ్మాయిని సమీపించినకొలదీ అబ్బాయి కాళ్ళు మెత్తబడసాగాయి. నెమ్మదిగా అడుగులో అడుగులు వేసుకుంటూ నడవటం ప్రారంభించాడు. శరీరం వణుకుతోంది. నే నివి అన్నీ కనిపెడుతూనే వున్నాను.

ఆమెను సమీపించాం. అటు తిరిగి ఆమె నీళ్ళకేసి చూస్తూందేమో మా రాకను గుర్తించినట్లు లేదు. ఆమెకు బాగా దగ్గర్లోకి వచ్చాక ఆగాం. ఆగుతూనే సుబ్బారావు నా కేసి చూశాడు. వాడి మొహంలో బెదురూ భయం సమాన పాళ్లలో వున్నట్లు కనిపించాయి. సుబ్బారావు ఆమెకేసి చూశాడు. ఆమె ముఖం అటు పెట్టుకుని వుంది. ఏం చెయ్యాలో, ఎలా పలకరించాలో అర్థం కాక కాబోలు పాపం సుబ్బారావు తెగ తికమక పడ్డాడు. అప్పట్లో వాడి అవస్థ చూసి నాకే జాలేసింది.

కొంతసే పయింది. ఏవో కొన్ని చేష్టలూ కొన్ని శబ్దాలూ చేశాడు. చేష్టలకు ఫలితం లేకపోగా శబ్దాలు వాడి హృదయ కుహరం దాటి బయటకు రావేలేదు. నా కేసి దిక్కు మొహంతో చూశాడు. ఓ పక్కని జాలివేసూ వున్నా కళ్ళతో 'కానియ్యి' అన్నట్లు సంజ


## పూవు మీ అదృష్టము చెప్పగలదు



మీ భవిష్యత్తులో ఏమి జరుగబోవునదిన్నీ, మీ సరియైన చర్య గురించిన్నీ మీవు తెలుసుకొన గోరినట్లయితే ఒక పోస్టుకార్డు పైని మీ కిష్టమగు ఒక పుష్పము పేరున్నూ, మీవు వ్రాయు తేదీ, వేళ వివరములున్నూ, మీ సరియైన చిరునామాయున్నూ వెంటనే వ్రాసి పంపుము.

జ్యోతిష శాస్త్రములోని రహస్య గణితము మూలముగా మేము గుణించి, మీవు కార్డు వ్రాసిన తేదీ లగాయతు 12 మాసములలోను మీయొక్క అదృష్టము, లాభ నష్టములు, జీవిత మార్గము, ఏ వ్యవహారములో మీకు జయముకలుగును, మీ ఉద్యోగ విషయంలో మంచి చెడ్డలు, మార్పులు, ఆరోగ్య విషయము, పరదేశ గమనము, తీర్థయాత్రలు, వివాహము, స్త్రీసుఖము, సంతానము, విధివిశేషములు, లాటరీ, ఆకస్మిక ద్రవ్యలాభం మొదలగువానిని గురించి స్పష్టముగా మాసవారీగా వ్రాసి రు. 1-8 లకు మాత్రము వి. పి. గా పంపగలము. (వి. పి. చార్జీలు ప్రత్యేకం) దుష్టగ్రహము లేమైన వున్నయెడల శాంతిచేయు విధానం కూడా తెలుపుడు చేయడమగును. వివరములు మా పూర్తిపైని పంపబడును మేము పంపిన లోగట్టు మీకు తృప్తిగానుండనియెడల పైకము వాపసు చేయబడును. ఒకసారి పరీక్షించి చూడుడు. మీ అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి.

Shree Swami Satyanarain Jyotish Ashram (A.P.W.), NAKODAR (Pb.)

చేశాను. దూరాన వున్నా సుబ్బారావు దీక్షవేపు చూశాడు. సుబ్బారావుకు దీక్ష తనవేపే చూస్తున్న ట్లనిపించింది. కనకం ఎల్లామూ తనకేసే చూస్తు న్నాడు. మళ్లీ నా వేపు యింకోమారు చూసి 'తప్పదురా భగవంతుడా' అనుకుని యింక కార్యక్రమంలో పడ్డాడు సుబ్బారావు.

పావుగంట విశ్వప్రయత్నం చేయగా ఆమె చెవులకు వినిపించేటంత శబ్దంతో దగ్గ గలిగాడు. ఆమె దిగ్గన వెనక్కు తిరిగి చూసింది. ఆమె అలా చూస్తుందని అనుకునే వున్నాడు కాని ఆమె చూశాక తనేం చేయాలో నిర్ణయించుకోలేదు. అందువల్ల కొంచెం కంగారుపడి చివరకు ఒక మందహాసం చేశాడు సుబ్బారావు. నేను వారిరువురికీ సమీపంలో నుంచుని పరిశీలిస్తూనే వున్నాను. మొదట్లో ఆమె ముఖంలో కొంచెం కలవర పాటు కనిపించింది. కాని వెంటనే అది మాయం అయి ఆమె ముఖంమీద కూడా చిరునవ్వు తాండవించింది.

నాకు ఆశ్చర్యం వేసింది.

నవ్వుతూనే ఆమె "ఇలా వచ్చా రేమిటి?" అంది.

"అబ్బే మరేం లేదూ —" అంటూ మనవాడు పీళ్ళు నమలసాగాడు.

"మీ కీ వూరు ట్రాన్స్ఫర్ అయిందా? లేక మీ కీ వూళ్లో ఎవరైనా స్నేహితు లుంటే చూసిపోదామని వచ్చారా?" అంది ఆమె.

"ట్రాన్స్ఫరా? అబ్బే లేదు. ఈ వూళ్లో పనుంటేనూ వచ్చాను" అన్నాడు సుబ్బారావు ప్రతి అక్షరం తర్వాతా విరామం యిస్తూ.

"అయితే మకాం ఎక్కడ?"

"వీరి యింట్లో" అని సుబ్బారావు నన్ను చూపిం చాడు.

"వీరునే........" అని అర్థోక్తిలో ఆగిపోయిం దామె.

"ఇతనికి యీ వూళ్లో రత్నాల షాపు వుంది. రత్నాల బిజినెస్ చేస్తూ వుంటాడు. నా చిన్ననాటి స్నేహితుడు" అన్నాడు సుబ్బారావు.

"సంతోషం. నమస్కారమండి. పార్కు మొగలో వున్న షాపు మీదేనా అండీ? మిమ్మల్ని అక్కడ చూసినట్టు గుర్తు" అంది నన్ను.

"అవునండీ" అనక తప్పలేదు నాకు.

నాకు వాళ్ల సంభాషణ చూస్తే యింత క్రితమే వాళ్లిద్దరూ పరిచయ మున్నవాళ్లలాగ తోచింది. అందులో సుబ్బారావే ఇంకా కొంచెం మరచిపోయి వుంటాడు. కాని ఆమె వీడికి బాగా పరిచయస్తురాలై ఆ పరిచయం యింకా మరచిపోలేదు. ఈ పరిస్థితిలో సుబ్బారావు ఏమీ శ్రమ లేకుండానే హీరో లా గున్నాడు. ఆమె వీడి స్నేహితురాలని పాపం కనకానికి తెలియదు. కుతూహలం వేశాడు.

ఈ విధంగా నే నేదో ఆలోచిస్తూంటే ఆమె మెళ్లోంచి ఒక నెక్లెసు తీసి "ఏమండీ, యీ రాయి పోయింది. మళ్లీ యీ రాళ్లతో కలిసే రాయి ఎంతవుతుం దంటారు?" అని అడిగింది నన్ను.

నా గుండె గతుక్కుమంది. ఆ రాయి అయిదు రూపాయలే వుంటుందో, అయిదు వందలే వుంటుందో అసలు తెలియదు నాకు. అసలు అలాంటి రాళ్ళు కొనటం మాట అలావుంచి ఎప్పుడేనా చూస్తేనా వాటి ఖరీదు తెలియడానికి? వాకీ వెధవ యిబ్బంది తెచ్చి పెట్టా డేమిటి చవట పరిచయం పీడానూ? ఏ గుమా స్తాయో అంటే సరిపోదు. తన 'స్టేటస్' మంద బెట్టుకోవడంకోసం నన్ను ఈ అడకత్తెరలో పెట్టాడు. వాడే సర్దుతా డేమో మాట అని చూశాను. సుబ్బారావుకేసి. పచ్చి వెలక్కాయ గొంతున పడ్డట్టు గుటకలు మింగుతున్నాడు కళ్ళు తేలవేస్తూ. అటు వంటివాడు నన్నేం ఉద్ధరిస్తాడు?

"ఏమండీ, ఎంత వుంటుంది?" అంది ఆమె.

చటుక్కున "ఆ వివరాలన్నీ జ్ఞాపకమా? అయినా వ్యాపారాలు చెయ్యడమే కాని దీనిలో మంచి చెడ్డలు మా గుమాస్తాలకు తెలిసినట్టు మాకు తెలియవండీ" అన్నాను.

అంతటితో వదిలింది కాని లేకపోతే నా పని అవును.

తరువాత ఏవో ఆ కబుర్లూ యీ కబుర్లూ చెప్పి "అయితే మీ బ్రదర్ ఏం చేస్తున్నాడు?" అని ప్రశ్నించింది ఆమె సుబ్బారావును.


నేను ఎరుగున్నంతమటుకు సుబ్బారావుకు అన్నలు కాని, తమ్ముళ్లు కాని లేరు. ఆమె ఎవర్ని ఉద్దేశించి అందో వెంటనే ఏం సమాధానం యివ్వలే డు. రెండో క్లాసు చదువుతున్నాడనాలో, ఉద్యోగం చేస్తున్నా డనాలో, రిటైరయ్యాడనాలో ఏమనాలో తెలియదు. ఏమీ తోచక మొహం తుడుచుకోడం కోసం జేబులో చెయ్యిపెట్టి జేబు రుమాలు తీసి కళ్లూ నుదురూ అద్దుకోసాగాడు సుబ్బారావు.

"సారీ — మొన్న ఎవర్నో అంటే నమ్మలేదు. మీ దగ్గర అసలు విషయం తెలుసుకోవచ్చునుకదా అని అడిగాను. క్షమించండి. పాపం మీ కదంతా జ్ఞాపకం చేశాను" అంది.

బ్రతుకు జీవుడా అని కొంచెంసేపు దుఃఖం నటించి తదుపరి ఆమె దగ్గర శలవు తీసుకున్నాడు సుబ్బారావు. నేను కూడా వాడిని వెంబడించాను. రెం డడుగులు వేశామో లేదో అప్పటివరకూ దూరా న్నుంచి మమ్మల్ని పరిశీలిస్తున్న కనకం, దీక్ష వచ్చి మమ్మల్ని కలుసుకున్నారు.

నా సౌఖ్యం యివ్వకుండానే కనకం "ఓడిపో యూనురా" అంటూ పర్సులోంచి అయిదు రూపా యల నోటు తీస్తున్నాడు.

ఇంతలో వెనుకనుంచి "మిమ్మల్నే" అని ఒక కేక వినిపించింది. నలుగురం వెనక్కు తిరిగి చూశాం. ఆమె! వాలు గడుగుల్లో మమ్మల్ని కలుసుకుని నలు గుర్నీ ఎగా దిగా చూసింది. తర్వాత సుబ్బారావు వైపు తిరిగి "మా బాగా పల్టీ కొట్టించాం. మనమే తెలివైన వాళ్లం అనుకుంటున్నారు కాబోలు. పాపం! ...మిస్సు లేకపోతే సరి" అంటూనే మాకేసి చూసింది. మా నలుగురి మొహాల్ని కత్తివాటుకు నెత్తురు చుక్క లేదు.



చర్మబాధల కన్నిటికి

సైబాల్

చర్మవ్యాధు లన్నిటిని శీఘ్రంగా నివారణచేసి, విషక్రిమి నాశనియై త్వరితంగా కుదుర్చుటలో "సైబాల్" ప్రసిద్ధి కెక్కింది. కురుపులు, గజ్జి, ఎగ్జిమా, స్కాబిస్, మొటిమలు, తామర, కాళ్ల పగుళ్ల, వ్రణములు మొదలైన వాటిని కుదర్చడంలో అద్భుతంగా పనిచేస్తుంది.

బిడ్డల ఆరోగ్యమునకు

ప్రసిద్ధి చెందినది.

రమణీస్ బేబి గ్రైప్




తయారీదారు

ది సౌత్ ఇండియన్

మాన్యుఫాక్చరింగ్ కో., మధుర.

డిస్ట్రిబ్యూటర్సు:

సీతారామ జనరల్ సొద్సు ఏజెన్సీస్

విజయవాడ, సికింద్రాబాద్

బరంపురం, (గంజాం), బొంబాయి, బెంగుళూరుసిటీ